ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 40.3, కనిష్ఠం 28.7
నిజామాబాద్ జిల్లా వార్తలు
5
శుక్రవారం 29 మార్చి 2024



ఈనెల 31 వరకు అడ్మిషన్లకు అవకాశం


నిజామాబాద్అర్బన్, మార్చి28: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు తీసుకునేందుకు రూ.200 అపరాధ రుసుముతో ఈనెల 31వరకు అవకాశం ఉందని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, అధ్యయన కేంద్ర రీజినల్ కోఆర్డినేటర్ కె.రజిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో బీఏ, బీకాం, బీఎస్సీ, పీజీలో ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ కోర్సులకు అవకాశం ఉందని తెలిపారు. అడ్మిషన్ తీసుకునే విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని వాటి ఒరిజినల్ సర్టిఫికెట్లతో అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని కోరారు.





ఎస్సారెస్పీ వద్ద విదేశీ పక్షుల సందడి

» శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్‌కు వచ్చిన విదేశీ ఫ్లెమింగ్ పక్షులు » జింకలు సైతం.. » చూసేందుకు తరలొస్తున్న పర్యాటకులు » పర్యాటక కేంద్రంగా ఏర్పాటుకు చర్యలు





నిజామాబాద్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పక్షులు, జింకల రాక మొదలైంది. ప్రాజెక్టులో నీటిమట్టాలు తగ్గడంతో విదేశీ పక్షులు వలస వస్తున్నాయి. ప్రాజెక్టులో నీళ్లు తగ్గడంతో బ్యాక్‌వాటర్ ప్రాంతంలో జింకల రాక మొదలైంది. ప్రతీ ఏడాది వేసవిలో పక్షులు, జంతువులు నీటికోసం ఇతర ప్రాంతాల నుంచి వలస వస్తున్నాయి. బ్యాక్ వాటర్ ప్రాంతంలో కొన్ని రోజుల పాటు ఉండి వర్షాకాలం మొదలు కాగానే ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాయి. బ్యాక్ వాటర్‌లో సుమారు 2నెలల పాటు జంతువులు, పక్షుల సందడి ఎక్కువగా ఉంటుండటంతో చూసేందుకు జిల్లా వారితోపాటు ఇతర ప్రాంతాల వారు వస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో బ్యాక్ వాటర్‌కు పక్షులను, జంతువులను చూసివెళ్తున్నారు. చివరకు జిల్లా అటవీ శాఖ అధికారులు కూడా నూతనంగా రిక్రూట్ చేసిన సిబ్బందికి బ్యాక్ వాటర్ ప్రాంతంలో శిక్షణ ఇస్తున్నారు. జంతువులు, పక్షులపై అవగాహన కలిగిస్తున్నారు. అటవీశాఖ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అధికారులు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలను చేస్తున్నారు.

• బ్యాక్ వాటర్ వద్ద విదేశీ పక్షులు

శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ప్రాంతంలో పక్షులు, జింకల రాక మొదలైంది. డొంకేశ్వర్ మండలం పరిధిలోని చిన్నయానం, జీజీనడ్కుడ, గాదేపల్లి, నూత్‌పల్లితోపాటు ఇతర గ్రామాల పరిధిలోని బ్యాక్‌వాటర్‌లో ఈ పక్షులు సందడి చేస్తున్నాయి. నందిపేట మండలం పరిధిలోని కొన్ని గ్రామాల పరిధిలో కూడా బ్యాక్ వాటర్‌కు ఈ పక్షులు వచ్చి సందడి చేస్తున్నాయి. విదేశీ పక్షులైన ఫ్లెమింగ్‌తో పాటు ఇతర రకాల పక్షులు వలస వస్తున్నాయి. వేల సంఖ్యలో ఈ పక్షులు ఈ ప్రాంతంలో వలస రావడంతో పాటు బ్యాక్ వాటర్‌లోనే ఉంటున్నాయి. జింకలతోపాటు ఇతర జంతువులు వచ్చి చేరుతున్నాయి. ప్రతీ సంవత్సరం ప్రాజెక్టులో నీళ్లు తగ్గగానే విదేశీ పక్షులతో పాటు స్వదేశీ పక్షులు వలస వస్తున్నాయి. 2నెలల పాటు ప్రాజెక్టు ప్రాంతాల్లోనే ఉండి వర్షాలు మొదలు కాగానే తిరిగివెళ్తున్నాయి. ఫ్లెమింగ్ పక్షులు సైబేరియా ప్రాంతం నుంచి వలస వస్తున్నట్లు అటవీశాఖ అధికారులు చెప్తున్నారు. ఈ పక్షులే కాకుండా పలు రకాల పక్షులు కూడా ఈ గ్రామాల పరిధిలో వచ్చి చేరుతున్నాయి. గ్రామస్థులు కూడా పొలాల్లో ఉన్న ఈ పక్షులను కాపాడే ప్రయత్నాలు చేస్తున్నారు. పక్షులతోపాటు అటవీ జంతువులను వేటాడకుండా చూస్తున్నారు. వీటిని చూసేందుకు జిల్లావాసులతోపాటు ఇతర జిల్లా వాసులు వచ్చి వెళ్తున్నారు. రాష్ట్ర ఉన్నతాధికారులు కూడా వీకెండ్‌లో ఈ ప్రాంతాన్ని విజిట్ చేస్తున్నారు.

• పక్షులు, జంతువుల సంరక్షణలో అటవీ అధికారులు

బ్యాక్ వాటర్ పరిసర ప్రాంతాల్లోకి వచ్చే పక్షులు, జంతువులను సంరక్షించేందుకు అటవీ అధికారులు చర్యలు చేపడుతున్నారు. పక్షులను వేటాడకుండా చూస్తున్నారు. పక్షులు, జింకలతోపాటు ఇతర జంతువులు వేసవిలో వస్తుండటంతో ఈ ప్రాంతంలో పర్యాటక కేంద్రంగా మార్చేందుకు అటవీశాఖకు చెందిన కార్పొరేషన్ మూడేళ్లక్రితం ప్రయత్నాలు మొదలుపెట్టింది. డొంకేశ్వర్ మండలం ప్రాంతంలో ప్రత్యేకరోడ్లను వేయడంతోపాటు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కార్పొరేషన్ ద్వారా 5కోట్ల వరకు వెచ్చించేందుకు సిద్ధమైంది. ప్రతిపాదనలు పంపించడంతోపాటు ఈజీఎస్ కింద రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టింది. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు గత ప్రభుత్వహయాంలో అనుమతులు వచ్చేలా చూశారు. తర్వాత కొన్ని కారణాలతో పూర్తిస్థాయిలో పనులను మొదలుకాలేదు. ప్రస్తుతం కొత్తప్రభుత్వం రావడం, జిల్లా ఇన్‌చార్జి మంత్రిపరిధిలోనే పర్యాటక శాఖ ఉండటం వల్ల ఆ ప్రాజెక్టు మళ్లీ రూపుదిద్దుకుంటుందని భావిస్తున్నారు. అటవీశాఖలో కొత్తగా రిక్రూట్ చేసుకున్న ఉద్యోగులకు ఈ ప్రాంతంలో కూడా ఒకటిరెండు రోజులు శిక్షణ ఇచ్చారు. రాష్ట్రస్థాయిలో అటవీ, ఇతర శాఖల ఉన్నతాధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించి పూర్తిస్థాయిలో ఏర్పాట్లుచేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ నిర్ణయం ఆధారంగా పర్యాటక కేంద్రంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందే అవకాశం ఉంది.



బాధితులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ (ఫైల్)

జిల్లాస్థాయిలో గ్రీవెంట్స్ కమిటీ ఏర్పాటు

• సరైన ఆధారాలు చూపిన వారికి తిరిగి ఇవ్వనున్న నగదు : కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నిజామాబాద్ అర్బన్, మార్చి28: జిల్లాస్థాయిలో గ్రీవెంట్స్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ తనిఖీల్లో 50 వేల కంటే ఎక్కువ నగదు, బంగారం, వెండి సరైన ఆధారాలు చూపకుంటే తనిఖీ అధికారులు డబ్బులను, వస్తువులను జప్తుచేస్తున్నట్లు తెలిపారు. తనిఖీలో జప్తుచేసిన నగదు, బంగారం, వెండి వస్తువులు 10లక్షలకు లోబడి ఉండి ఆధారాలు చూపిన పక్షంలో విడుదల చేయడానికి జిల్లాస్థాయిలో గ్రీవెంట్స్ కమిటీని ఏర్పాటుచేశామని పేర్కొన్నారు. ఈ కమిటీకి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చైర్మన్‌గా వ్యవహరిస్తారని,సహకారశాఖ డిప్యూటీ రిజిస్ట్రార్ జిల్లా కోశాధికారిలతో జిల్లా గ్రీవెంట్స్ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. 10లక్షలలోపు నగదు, బంగారం, వెండి వస్తువులకు సంబంధించిన ఆధా రాలను డీజీసీ కమిటీ పరిశీలించి అన్ని సక్రమంగా ఉన్న వాటిని విడుదల చేస్తుందని పేర్కొన్నా రు. ఒకవేళ జప్తు చేయబడిన నగదు, బంగారం, వెండి ఇతర వస్తువుల విలువ 10లక్షలకు మించి ఉంటే ఈ కమిటీ వివరాల పరిశీలనకోసం ఆదాయపన్ను విభాగం నోడల్ అధికారికి పంపుతుందని తెలిపారు. వారి పరిశీలన రిమార్కుల ప్రకారం తనిఖీల్లో 10లక్షల కు మించిపట్టుబడిన నగదు, బంగారం, వెండిని విడుదల చేస్తారని తెలిపారు. జిల్లాలో నేటి వరకు 3 కేసులు నమోదుచేసినట్లు చెప్పారు. ఇందులో ఓ కేసులో 50వేలకు తగిన ఆధారాలు చూపడంతో డీజీసీ కమిటీ ఆ మొత్తాన్ని విడుదల చేసిందని తెలిపారు. ఎవరూ 50వేల కంటే ఎక్కువ డబ్బులు బంగారంతో ప్రయాణించకూడదని వెల్లడించారు. తెలియక ప్రయాణించిన తనిఖీల్లో డబ్బును, బంగారం, వెండి వస్తువులను జప్తు చేయబడితే సంబంధిత ధ్రువపత్రాలతో డీజీసీ కమిటీ నందు నోడల్ అధికారి పల్లె పాపయ్య, డిప్యూటీ రిజిస్ట్రార్ కోఆపరేటివ్ 79975 90472 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పోలీస్ ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్ టీమ్‌లతో తనిఖీలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు తెలిపారు.

రంజాన్ వేళలు

శుక్రవారం	శనివారం
ఇఫ్తార్ : సా. 6.34	సహర్ : ఉ. 4.50



అల్లాహ్ మార్గంలో ఒక ఉదయం లేదా ఒక సాయంత్రం గడపడంతో లభించే పుణ్యం ప్రపంచంలోని అన్ని సంపదల కంటే ఉత్తమం.



నిజామాబాద్ పార్లమెంట్‌లో.. త్రిముఖ పోటీ

- బలమైన అభ్యర్థులను బరిలోకి దింపిన ప్రధాన పార్టీలు
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించిన కాంగ్రెస్
- మూడు పార్టీల నేతలకు దశాబ్దాలుగా రాజకీయ పలుకుబడి
- రసవత్తరంగా సాగనున్న నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికలు

నిజామాబాద్, మార్చి28 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిజామాబాద్ పార్లమెంట్‌లో త్రిముఖ పోరు సాగనుంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి పోటీ పడుతున్న ముగ్గురు ఉద్దండులే కావడంతో పోరు రసవత్తరంగా పోరు కొనసాగనుంది. పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆరు దఫాలు ఎమ్మెల్యేగా పనిచేయగా ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి నాలుగు దఫాలు ఎమ్మెల్యేగా పనిచేయగా ప్రస్తుతం ఎంపీ అభ్యర్థిగా పోటీకి దిగారు. సిట్టింగ్ ఎంపీనే రెండో దఫా బీజేపీ తమ అభ్యర్థిగా ప్రకటించడంతో ఆయన ప్రచారంలో ముందున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ బీసీ అభ్యర్థులను బరిలోకి దించగా కాంగ్రెస్ ఓసీ అభ్యర్థిని ప్రకటించడంతో ఈ పోరు గట్టిగా కొనసాగనుంది. మూడుపార్టీల నేతలు బలమైన సామాజిక వర్గాలకు చెందినవారు కావడంతో రాజకీయంగా పలుకుబడి ఉన్న వారు కావడంతో పోటా పోటీగా ఈ దఫా పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్నాయి. అభ్యర్థులను ప్రకటించడంతో వారు ఓటర్ల మద్దతును కూడగట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. భారీ ప్రచారాలకన్న మండలస్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ మద్దతును కూడగడుతున్నారు. తమ ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి పనులను వివరిస్తూనే ఈ దఫా గట్టి పోటీ ఇవ్వడంతోపాటు గెలిచేందుకు ఎవరికి వారే ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. ఈ ఎన్నికలు మూడు పార్టీలకు తప్పనిసరి కావడంతో పార్టీల నేతలు కూడా జోరుగా అభ్యర్థులు ప్రచారాలు నిర్వహించేందుకు ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు.

మూడు పార్టీల్లో బలమైన అభ్యర్థులు

నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ ఎట్టకేలకు ప్రకటించింది. బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులను ముందే ప్రకటించగా అన్ని అవకాశాలను పరిశీలించి ఏఐసీసీ నేతలు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వైపు మొగ్గు చూపారు. ఆయన అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించడంతో ప్రచారం ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ఈ దఫా పార్లమెంట్‌కు మూడు పార్టీల నేతలు బలమైన అభ్యర్థులను బరిలోకి దించారు. గత పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే మూడు పార్టీల నేతలకు పార్టీ క్యాడర్‌తోపాటు సొంత ఇమేజ్ కూడా ఉంది. ప్రత్యక్ష రాజకీయాలతో మూడు దశాబ్దాలకుపైగా కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు సంబంధాలు ఉండగా బీజేపీ అభ్యర్థి సిట్టింగ్ ఎంపీ రాజకీయ కుటుంబానికి చెందినవాడు కావడం ఒక దఫా పార్లమెంట్ మెంబర్‌గా పనిచేయడంతో ముగ్గురికి సొంత మద్దతుదారులు ఉన్నారు. మూడు పార్టీల నేతలు కూడా ఆయా సామాజిక వర్గాలను పరిశీలించే బలమైన నేతలకు ఈ దఫా పార్లమెంట్‌లో పోటీ చేసేందుకు అవకాశాన్ని కల్పించారు.

కాంగ్రెస్ అభ్యర్థికి సుదీర్ఘ రాజకీయానుభవం

నిజామాబాద్ పార్లమెంట్ స్థానానికి పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సుదీర్ఘ కాలం రాజకీయ అనుభం కలిగి ఉన్నారు. సమితి ప్రెసిడెంట్‌గా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన జీవన్‌రెడ్డి పదకొండుసార్లు జగిత్యాల నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. గత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఎంపికై ప్రస్తుతం కొనసాగుతున్నారు. రెండుసార్లు రాష్ట్ర మంత్రిగా పనిచేసిన ఆయన సుదీర్ఘకాలం రాజకీయాల్లో కొనసాగుతున్నారు. న్యాయవాదిగా మొదట పనిచేసిన ఆయన కరీంనగర్ పార్లమెంట్‌కు జరిగిన 2006, 2008 బైఎలక్షన్‌లో మాజీ సీఎం కేసీఆర్‌పై పోటీచేసి ఓడిపోయారు. డీలిమిటేషన్ తర్వాత జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాలు నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోకి రావడంతో ఈ దఫా ఆయన పోటీకి దిగుతున్నారు. సొంత పార్లమెంట్ కావడం వల్ల ఆయన గట్టి ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. కరీంనగర్ పార్లమెంట్‌కు పోటీ చేసేందుకు అవకాశం వచ్చిన పట్టుబట్టి నిజామాబాద్ పార్లమెంట్‌కే మొగ్గు చూపారు. అందరు నేతల సమన్వయంతో ముందుకు పోయేందుకు ఆయన ప్రయత్నాలు చేస్తున్నారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రచారాన్ని నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.

బీఆర్ఎస్‌కు అభ్యర్థికి బలమైన అనుచరగణం

సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టిన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నాలుగు దఫాలు శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆర్మూర్, బాన్సువాడ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాలనుంచి ఆయన నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఆయనకు పరిచయాలు ఉండటం తన అనుచర వర్గం ఉండటం బలమైన సామాజిక నేత కావడంతో జగిత్యాల, కోరుట్ల నియోజక వర్గాల పరిధిలో తనకున్న పరిచయాలకు అనుగుణంగా బీఆర్ఎస్ అధిష్ఠానం ఆయన్నే అభ్యర్థిగా ప్రకటించింది. పార్లమెంట్ పరిధిలో బలమైన క్యాడర్ కూడా ఉండటం వల్ల పూర్తిస్థాయిలో ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అభ్యర్థిగా ప్రకటించగానే అన్ని నియోజకవర్గాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తూ హాజరవుతున్నారు. పూర్తిస్థాయిలో ప్రచారాన్ని కొనసాగించేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు.

సిట్టింగుకే రెండోసారి బీజేపీ అవకాశం

సిట్టింగ్ ఎంపీ అరవింద్‌కే బీజేపీ రెండోదఫా అవకాశమిచ్చింది. రాజకీయ వారసత్వం ఉండటం డీఎస్ తనయుడు కావడంతో జిల్లాలో ఆయనకు పట్టు ఉంది. తండ్రి కాంగ్రెస్‌లో కీలకపదవులను నిర్వహించారు. బీఆర్ఎస్‌లోనూ కొంతకాలం ఉండటంతో రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. డీఎస్ వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న ఎంపీ అరవింద్ గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీజేపీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీతో గెలుపొందారు. గత ఎన్నికల తరుణంలో పసుపుబోర్డు తీసుకువస్తానని హామీఇచ్చి ప్రధానితో ప్రకటన చేయించడంతోపాటు పసుపు బోర్డు ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం కూడా బోర్డుకు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పాటు గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. జిల్లాలోనే పెట్టేందుకు సిద్ధమవుతోంది. గత ఎన్నికల్లో గెలిచిన అరవింద్‌వైపే బీజేపీ అధిష్ఠానం మొగ్గుచూపడంతో పాటు ఆయన్నే రెండోదఫా అభ్యర్థిగా నిలబెట్టింది. అప్పటినుంచి ఆయన పూర్తిస్థాయిలో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. పార్లమెంట్ పరిధిలో పర్యటిస్తూ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. సమన్వయ సమావేశాలు నిర్వహించడంతో పాటు పూర్తిస్థాయిలో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

హోరెత్తనున్న ప్రచారం

ఈ దఫా పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేస్తున్న ముగ్గురు అభ్యర్థులు బలమైన నేతలే. వీరు ముగ్గురు శాసనసభ ఎన్నికల్లో పోటీ చేశారు. ముగ్గురు ఓటమి పాలు అయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయగా, ఎంపీ అరవింద్ కోరుట్ల నుంచి పోటీ చేశారు. ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి జగిత్యాల నుంచి పోటీచేసి ఓటమిపాలయ్యారు. మూడు పార్టీల నేతలు కూడా శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి ఈ దఫా పార్లమెంట్‌కు పోటీ పడుతున్నారు. ముగ్గురు కీలకవ్యక్తులే కావడం అందరికి క్యాడర్ మద్దతు ఉండటం వలన ఈ దఫా పోటీ త్రిముఖంగానే కొనసాగనుంది. ముగ్గురు బలమైన నేతలు కావడం వల్ల ప్రచారం కూడా హోరెత్తనుంది. బీజేపీ నేతలు సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తుండగా బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎంపీని గెలిపించుకొని తమకు అండగా ఉండే విధంగా చూసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పదేళ్ల తర్వాత నిజామాబాద్ పార్లమెంట్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు గట్టి ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మూడు పార్టీల తరపున బలమైన అభ్యర్థులను బరిలోకి దింపడంతో స్థానాలను నిలబెట్టుకునేందుకు పార్టీ నేతలు కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో బీఆర్ఎస్‌కు ముగ్గురు ఎమ్మెల్యేలు ఉండగా బీజేపీకి ఇద్దరు, కాంగ్రెస్‌కు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. ప్రధానంగా తమ హయాంలో చేసిన పనులను వివరిస్తూ ఓటర్ల మద్దతును కూడగట్టేందుకు మూడు పార్టీల నేతలు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ త్రిముఖ పోటీలో ఎవరివైపు ఓటర్లు మద్దతు పలుకుతారో పోలింగ్ రోజు తేలే అవకాశం ఉంది. అయితే ఇప్పటికే ప్రచారాన్ని మూడు పార్టీలు ప్రారంభిస్తూ ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. మరికొన్ని రోజుల్లో ఈ మూడు పార్టీల ప్రచారం హోరెత్తనుంది.

రైలు కింద పడి ప్రేమజంట ఆత్మహత్య

- బాసర రైల్వే స్టేషన్ వద్ద ఘటన
- మృతులు ఇద్దరూ జిల్లా కేంద్రానికి చెందినవారే..



నందిత (ఫైల్)



శ్రీకాంత్ (ఫైల్)

ఖిల్లా, మార్చి 28: పెళ్లికి పెద్దలు అంగీకరించక పోవడంతో జిల్లాకేంద్రానికి చెందిన ఓ ప్రేమ జంట నర్సాపూర్ నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన గురువారంరాత్రి నిర్మల్ జిల్లా బాసర రైల్వేస్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. రైల్వే ఎస్సై సాయరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని కోటగల్లికి చెందిన సూరం శ్రీకాంత్ (28) నగరంలోని విశ్వభారతీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. నందిత నిశిత కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతోంది. వీరిద్దరూ కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం వారి కుటుంబసభ్యులకు తెలిసి పెళ్లికి నిరాకరించారు. దీంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నారు. నందిత చదువులో చాలా తెలివైందని తోటి విద్యార్థులు తెలిపారు. శ్రీకాంత్ సైతం ఎటువంటి వివాదాల జోలికి వెళ్లేవాడు కాదని తెలిసింది. వీరిద్దరి మృతితో ఇరు కుటుంబాల్లో విషాద ఛాయలు నెలకొన్నాయి. మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు.

సాలూరలోని పదో తరగతి పరీక్ష కేంద్రంలో మాస్ కాపీయింగ్ కలకలం!!

బోధన్ రూరల్, మార్చి 28: సాలూర మండల కేంద్రంలో జరుగుతున్న పదో తరగతి పరీక్షల్లో గురువారం మాస్ కాపీయింగ్ కలకలం రేపింది. ఓ యువకుడు పాఠశాల ఫ్యాన్‌గా మారి విద్యార్థులకు చిట్టీలు అందించాడే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

● కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్

ఎడపల్లి, మార్చి 28: నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యానికి ఎలాంటి తరుగు, కోతలు లేకుండా రైతుకు పూర్తి స్థాయిలో మద్దతు ధర దక్కేలా చూడాలని, రైతులు తాము పండించిన వరి పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరను పొందాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. గురువారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి భవన కార్యాలయం ఎదుట ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం రైతులు కొనుగోలు కేంద్రంకు తెచ్చి ఆరబెట్టిన వరి ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ముందుగానే వరి దాన్యంలో తాలు, మట్టి బెడ్డలు లేకుండా చూసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ముందుగానే వరి దాన్యాన్ని పరిశీలించి రైతులను చైతన్య పరచాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. మిల్లర్లతో మాట్లాడి రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. ఇందులో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాయాగౌడ్, సివిల్ సప్లైస్ డీఎం జగదీశ్, డీఎస్‌వో చంద్ర ప్రకాష్, జిల్లా సహకార శాఖ అధికారి సురేష్ కుమార్ ఎడపల్లి తహసీల్దార్ దన్వాల్, ఐకేపీ డీపీఎం సాయిలు, ఏపీఎం సాయిలు, సెంటర్ ఇంచార్జి భాస్కర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి, జ్యోతి, సిప గాయత్రి, రైతులు, తదితరులున్నారు.

'బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలి'

రుద్రూరు, మార్చి 28: మోదీని మూడోసారి ప్రధానమంత్రిని చేయడం కోసం యువత ఐకమత్యంతో సమన్వయంతో దేశాభివృద్ధి కోసం కృషి చేస్తున్న బీజేపీని గెలిపించాలని బీజేపీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్‌లో బీజేపీ జెండా ఎగరడ వేయడం కోసం నియోజకవర్గాల యువత కృషి చేయాలన్నారు. గురువారం మండల కేంద్రంలోని శశిరేఖ గార్డెన్‌లో రుద్రూరు, కోటగిరి, పొతంగల్ మండలాల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిబద్ధత, అంకిత భావంతో పనిచేసే కార్యకర్తలు బీజేపీ పార్టీలోనే ఉంటారని పేర్కొన్నారు. ప్రధాని మోదీని మరోసారి గెలిపించాలని కోరారు. బీజేపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, బాన్సువాడ నియోజకవర్గం నాయకులు యెండల లక్ష్మీనారాయణ, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షురాలు అరుణ తార, ప్రబారి మహిపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు మద్దతు తెలుపుతూ బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. అభ్యర్థి బీబీ పాటిల్ సమక్షంలో సుమారు 50 మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలు బీజేపీ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్లు, ప్రభావరీలు ముఖ్య నాయకులు, బీజేపీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో ఉత్సాహంగా 5కే రన్

బోధన్ రూరల్, మార్చి 28: ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు వీలుగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా గురువారం బోధన్ పట్టణంలో ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో 5కే రన్‌ను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ ఆర్డీవో రాజేశ్వర్, ఏసీపీ శ్రీనివాస్‌లు జెండా ఊపి 5కే రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అతికీలకమైందని, ఓటు హక్కును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు ఆయుధం లాంటిదని, మంచి నాయకున్ని ఎన్నుకుని ప్రగతి పథంలో ముందుకు సాగేందుకు ఓటు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, పట్టణ సీఐ వీరయ్య, రూరల్ సీఐ కోల నరేష్, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ విద్యా సంస్థ లు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖిల్లా డిచ్‌పల్లి సొసైటీ సమావేశం

డిచ్‌పల్లి,మార్చి 28: ఖిల్లాడిచ్‌పల్లి సహకార సంఘ సర్వసభ్య సమా వేశం విండో చైర్మన్ రాంచందర్‌గౌడ్ అధ్యక్షతన నేడు 11గంటలకు జరగ నుందని సంఘ కార్యదర్శి కిషన్ ఒకప్రకటనలో తెలిపారు.ఈమహాజన సభకు పాలక వర్గ సభ్యులు రైతులు సకాలంలో హాజరుకావాలనికిషన్ కోరారు.

'మొక్క సుడిలో పడే విధంగా స్ప్రే చేయాలి'



మారంపల్లిలో సజ్జ పంటను పరిశీలిస్తున్న ఏవో జోష్నభవాని

డొంకేశ్వర్ మార్చి28: డొంకేశ్వర్ మండలం మారంపల్లి గ్రామంలో సజ్జ పంటలను మండల వ్యవసాయాధికారిణి జోష్నభవాని పరిశీలించారు. సజ్జ పంటకు పిచికారి చేసేటప్పుడు రైతులు ఆకులతో పాటు మొక్క సుడులలో పడే విధంగా స్ప్రే చేయాలని అన్నారు. సజ్జ పంటను కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, ఆకులలోని కాండాలన్ని కొరికి తినడం వల్ల ఆకులపై తెల్ల టి పాలు ఏర్పడుతున్నాయని, రెండు, మూడు దశల్లో లద్దిపురుగులు ఆకు సుడిలో ఉండే రంధ్రాలు చేసుకుంటూ తినడం వల్ల విచ్చుకున్న ఆకులలో రంధ్రాలు ఏర్పడి లద్ది పురుగు ఉధృతి పెరుగుతుందని ఆమె తెలిపారు. పురు గు నివారణకు ఎకరానిక పది లింగార్షక బుట్టను ఏర్పాటు చేసుకోవాలని, పురుగు యొక్క నివారణకు క్లోరంత్రా నిలిప్రోల్ 60ఎంఎల్, స్పైనోటోరియం 80ఎంఎల్ మందును ఒక ఎకరానికి 200లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నరేష్, రైతులు తదిత రులు పాల్గొన్నారు.

మామిడిపల్లిలో గజ్జపూజ మహోత్సవం



మామిడిపల్లిలో గజ్జపూజలో పాల్గొన్న విద్యార్థినులు

ఆర్మూర్‌రూరల్, మార్చి28: ఆర్మూర్ మున్సిపల్ పరిధి మామిడిపల్లిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం గజ్జపూజ మహోత్సవం నిర్వహిం చారు. నటరాజ నృత్యనికేతన్‌లో శిక్షణ పొందిన చిన్నారులు గజ్జపూజ ద్వారా వేదికలపై తమ నట్యాన్ని ప్రదర్శించనున్నారు. ఆర్మూర్‌లోని శ్రీ బాషిత పాఠ శాలలో విద్యార్థులకు క్లాసికల్ డ్యాన్స్ తరగతులను నిర్వహించారు. కరస్పాం డెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ తమ సాంస్కృతి, సాంప్రదాయాలకు సంబంధించిన అన్ని విషయాలను విద్యార్థులకు నేర్పిస్తున్నామన్నారు. విద్యా ర్థులు వివిధ వేదికలపై తమ నట్యప్రదర్శనలు ఇచ్చి అవార్డులు సాధించారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నటరాజ నృత్యనితకేన్ వ్యవస్థాపకులు మా డవేటి నారాయణ, నృత్యగురువు బాశెట్టి మృణాళిని, విద్యార్థులు, చిన్నారులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో 5కే రన్

పెర్కిట్, మార్చి28: ఆర్మూర్ పట్టణంలో మామిడిపల్లి చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్, అంబేద్కర్‌చౌరస్తా వరకు 5కె రన్ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణం లో నిర్వహించిన కార్యక్రమంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ అవ గాహన పెంపొందించేందుకు గాను ఐ ఓటు ఫర్ షూర్ అంటు విద్యార్థులు, క్రీడాకారులు నినాదాలు చేస్తూ 5కె రన్ చేపట్టారు. అంబేద్కర్ వరకు కొన సాగిన ఈ 5కె రన్‌లో ఆర్డీవో రాజాగౌడ్ విద్యార్థులతో, మున్సిపల్, విద్యశాఖ, రెవెన్యూ సిబ్బందితో ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ బస్వారెడ్డి, తహసీల్దార్ గజనంద్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఎంఈవో రాజగంగారాం, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

గిరిరాజ్‌లో ఎయిడ్స్ నివారణపై వర్క్‌షాప్

నిజామాబాద్ అర్బన్, మార్చి 28: గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో గురు వారం ఎయిడ్స్ నివారణ కార్యక్రమంపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సి పల్ రామ్మోహన్‌రెడ్డి, విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రవీందర్‌రెడ్డితో పాటు రిటైర్డ్ ప్రొఫెసర్ నర్సింహారావు, నర్సింహస్వా మిలు హాజరయ్యారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఎయిడ్స్ నివారణపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్, రమేష్, సునీత, సతీష్‌కుమార్, డాక్టర్లు కుమారస్వామి, రవిరాజ్, సుమలత, అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన బార్ అసోసియేషన్ ఎన్నికలు



ఎన్నికల అధికారులతో గెలుపొందిన బార్ సభ్యులు

నిజామాబాద్ లీగల్, మార్చి 28: జిల్లా బార్ అసోసియేషన్ 2024-25 ఎన్నికలు గురువారం ప్రశాంతంగా నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా ఆమదాల సుదర్శన్, నారాయణదాసు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో మొత్తం 300 మంది ఓట్లు సద్వినియోగం చేసుకోగా, అధ్యక్ష పోటీకి జగన్ మోహన్‌గౌడ్ తన ప్రత్యర్థి సాయిరెడ్డిపై 12 ఓట్లతో గెలుపొందారు. ఉపాధ్యక్ష పదవికి పి.రాజు తన ప్రత్యర్థి శ్రీనివాస్‌గౌడ్‌పై 104 ఓట్లతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి వసంత్‌రావు తన ప్రత్యర్థి బాల్‌రాజు నాయక్‌పై 154 ఓట్లతో గెలుపొందారు. కోశాధికారిగా దీపక్, కార్యదర్శిగా ధన్‌పాల్ సురేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మహ్మద్ అయ్యూబ్, లైబ్రెరి సెక్రెటరీగా పిల్లి శ్రీకాంత్, మహిళా ప్రతినిధిగా ఏలేటి కవితారెడ్డి, ఎగ్జిక్యూటీవ్ బాడీ మెంబర్స్‌గా శ్రీని వాస్ చక్రవర్తి, బి.శివాజీ, లక్ష్మీనారాయణ, డి.రవి, జి.రజిత, ఎ.నారాయణ, విశ్వ కొసేన్‌రాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ పార్టీలోకి ఐలాపూర్ సింగిల్ విండో చైర్మన్

నందిపేట, మార్చి28: మండలంలోని ఐలాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ మీసాల సుదర్శన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, జిల్లా కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కో ఆపరేటీవ్ యూనియన్ లిమిటెడ్ రాష్ట్ర చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సమక్షంలో ఆర్మూర్ నియోజక వర్గం ఇంచార్జీ పొదు టూరి వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో సుదర్శన్‌తో పాటు సీనియర్ నాయకులు గం గాధర్, బట్టు సాయిరాం, నవీన్, మూడెడ్ల బాజన్నలు సైతం ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి టి జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించేందుకు కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, లిఫ్టచైర్మెన్ భోజా రెడ్డి, జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెంట ఇంద్రుడు, రాజు తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

చెరువు మన్ను..చేనుకు దన్ను



ట్రిప్పర్లద్వారా వివిధ గ్రామాలకు తరలివెళుతున్న నల్లమట్టి

భీమ్‌గల్ రూరల్, మార్చి28: ఈ సంవ త్సరం పసుపుకు మద్దతు ధర లభించడంతో బాల్కోండ నియోజక వర్గంలోని రైతులు ఖరీఫ్ లో సాగుచేసే పసుపుపంట దిగుబ డిపెంచుకోవడం కోసం చెరువుల నుండి ల భించే నల్లమట్టిపై ఆసక్తి కనబరుస్తున్నా రు. చెరువుల నుంచి మట్టిని ట్రిప్పర్లద్వారా తర లిస్తున్నారు. చెరువు మట్టితో భూమి సార వంతం అవుతుందని, చెరువు మట్టితో ఎన్నో లాభాలు వున్నాయని ఎడిఏ మల్లయ్య సూచి స్తున్నారు. భీమ్‌గల్ మండలంలోని ముచ్కూ ర్ గ్రామంలోని బసిరెడ్డి, నాళ్లచెరువుల నుం చి నల్లమట్టిని తరలిస్తున్నారు.

● చెరువు మట్టిలో పోషకాలెన్నో

గ్రామాల్లో వర్షాధార చెరువులు ప్రస్తుతం అడుగంటిపోతున్నాయి. ఎండిన చెరువుల్లోని 2 నుంచి 3 అడుగుల మేర పేరుకోయిన నల్లమట్టిని పంటభూముల్లో వేసుకోవాలి. చెరువునుంచి తీసిన మట్టిని పంట పొలాల్లో వేయడం ద్వారా ఆపొలాలు సారవంతం అవుతాయి.చెరువుమట్టి లోతును బట్టి అందు లోని పోషకాలు ఆధారపడి ఉంటాయి. ఇం దులో ఆమ్ల, క్షార తత్వాలతో పాటు పురుగు మందుల అవశేషాలు కూడా ఉండే అవకా శం ఉంటుంది. చెరువు మట్టిలోని పోషకాల స్థాయిని గుర్తించేందుకు మట్టి పరీక్షలు చేయించాలి. నేలకు సరైన మోతాదులో పోష కాలు అందుతాయి. సాధారణంగా చెరువుమ ట్టిలో 70 శాతం ఒండ్రు, 30 శాతం బంక మట్టి ఉంటుంది. పంటలకు అవసరమయ్యే భాస్వరం, పొటాష్‌లతో పాటు సూక్ష్మ పోష కాలు కూడా ఉంటాయి. చెరువు మట్టితో పాటు సేంద్రియ ఎరువులను కూడా కలిపి పొలంలో వేసుకోవడం ద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించవచ్చు. మొక్కలు ఆరోగ్యంగా ఎత్తుగా పెరుగుతాయి. పంట దిగుబడి పెరుగుతుంది.

చెరువు మట్టిలో సూక్ష్మ జీవులు ఎక్కువగా వుంటాయి



చెరువు మట్టిలో ఉండే సూ క్ష్మపోషకాలు నేలలో పోషకాల ను పెంచుతాయి.కరువు, వర్షా భావ పరిస్థితులను సైతం ఎ దుర్కోనే శక్తినినేలకు అందిస్తుంది. ఈసం వత్సరం పసుపు పంటకు మద్దతు ధర వుండడంతో రైతులు పసుపు పంట సాగు కు చెరువు మట్టి నల్లమట్టిని తరలించడా నికి ఆసక్తి కనబరుస్తున్నారు.

- ఏడీఏ మల్లయ్య

కోళ్లఎరువు, గొర్రెల ఎరువులకు పెరిగిన డిమాండ్



పంట సాగు కోసం లారీలో తీసుకు వచ్చిన ఎరువు



పొలంలో వేసిన పశువుల పెడ, మేకల ఎరువు, కోళ్ళ ఎరువు

డొంకేశ్వర్ మార్చి28: పసుపు పంటను వేసేందుకు మండల రైతు లు తోటలను సిద్దం చేస్తున్నారు. పసుపు వేసే మడిలో సేం ద్రీయ ఎరువులను లారీలలో తీసువకువచ్చి పొలంలో చల్లుతున్నారు. మం డల వ్యాప్తంగా ఉన్న పలు గ్రామాల్లో నూత్‌పల్లి, డొంకేశ్వర్, గాదే పల్లి, మారంపల్లి, నికాల్‌పూర్ గ్రామాలలో మేకల, పశువుల ఎరువు లను రైతులు తోట భూమిలో వేస్తున్నారు. అయితే పశువుల పెడ, మేకల ఎరువు, కోళ్ల ఎరువు ప్రతీ సంవత్సరం డిమాండ్ పెరుగుతు వస్తోంది. పసుపు సాగు చేస్తున్న రైతులు తెగుళ్ల రాకుండా అరికట్టేం దుకు పశువుల ఎరువు ఉపయోగపడుతుండడంతో పశువుల ఎరువు ధరలకు రెక్కలు వచ్చాయి.. గత నెల రోజుల క్రితం రూ.20 వేల వర కు ధర పలికిన లారీ ప్రస్తుతం రూ.35వేలకు చేరింది. ధర రైతులకు ఎక్కువైనప్పటికీ తెగుళ్ల తాకిడికి తట్టుకునే శక్తి ఉంటుం దని రేటుకు వెనుకాడకుండా కొనుగోలు చేస్తున్నారు. డొంకేశ్వర మండలంలో గత సీజన్‌లో 1200ఎకరాల్లో పసుపు సాగైంది. ప్రస్తుత ఏడాది పసుపు రెండు వేల వరకు సాగు పెరిగే అవకాశాలు ఉన్నట్టు వ్యవసాయా. దికారులు అంచనా వేస్తున్నారు.ఈ సంవత్సరం పసుపుకు సరైన ధర రావడంతో రైతులు పసుపు సాగును పెంచేందుకు ఆసక్తి చూపుతు న్నారు. మండలంలో పసుపు సాగు చేసే రైతులకు వ్యాపారులు బాన్సువాడ, నవీపేట్, సారాపూర్, బోదన్, తదితర గ్రామాల నుంచి మేకల ఎరువు, కోళ్ళ ఎరువు, గేదేలు పేడను లారీల ద్వారా తీసుకు వస్తున్నారు. కోళ్ళ ఎరువు రూ.33వేలు, మేకల ఎరువు రూ.39వేలు దూరం బటిట ఎరువుకు ధరను చెల్లిస్తున్నారు. ఒక లారీకి రూ.39వేల దాకా అవుతుంది. ఒక్క లారీలో ఐదు ట్రాక్టర్ల ఎరువు వస్తుందని వ్యాపారులు చెబుతున్నారు.పేడ కొరత ఉందని రైతులకు వ్యాపారులు చెబుతూ ఆగం చేస్తున్నారు. దీంతో రైతులు ధర ఎక్కువైన కొనుగోలు చేసేందుకు పోటీపడుతు న్నారు. ఒక ఎకరంలో రెండు లారీ పేడ వేస్తుంటారు. కానీ ధర అమాంతం పెర గడంతో ఒక్క లారీ మాత్రమే రైతులు వేస్తున్నారు. రైతులు సేంద్రీయ ఎరువుల కోసం రూ.45వేలు వరకు రైతులు పెట్టుబడి పెడుతు న్నారు.

● ఎరువుల వల్ల ఉపయోగాలు

పసుపు సాగు చేస్తున్న నేలలో పశువుల పేడ, కోళ్ళ ఎరువు, గొర్రె ఎరువు, గంగామట్టి వేయడం వల్ల మొక్క యొక్క వేరు వ్యవస్థకు అనుకూలంగా ఉంటుంది. సేంద్రీయ ఎరువు వేయడం వల్ల సూక్ష్మ జీవులు పెరుగుతాయి. నత్రజనీ, బాస్వరం, కార్బన్‌శాతం పెరిగి నేడు వ్యవస్థకు గాలి నీరు సరైన సమయానికి చేరి చీడపీడల నుంచి రక్షిం చుకోవడానికి ఉపయోగపడుతుంది. రైతులకు ఆశించినంత దిగుబడి వస్తుంది.

ఒక్కసారి రేటు పెంచేశారు

గత నెల రోజుల క్రితం రూ.20వేలు ఉన్న లారీ ఇప్పుడు ఏకంగా ఎరువుల కొరత ఉందని వ్యాపారులు చెబుతూ రూ.35వేలకు లారీ పోస్తున్నారు. పసుపుకు రేటు ఉండడంతో వ్యాపారులు అదే అసరాగా చేసుకొని ఎరువుల రేటును ఒక్కసారి పెంచేశారు. ఒక్క ఎకరంకు రెండు లారీల ఎరువు పోసేది కానీ రేటు ఎక్కువగా ఉండడంతో ఒక్క లారీ ఎరువు పోస్తున్నాం.

- మోర్తాడ్ రవి, రైతు, నూత్‌పల్లి

విద్యార్థులు భగత్ సింగ్ ఆశయాలను ఆచరించాలి



టీయూలో మాట్లాడుతున్న ప్రముఖ న్యాయవాది మాధవరావు

డిచ్‌పల్లి, మార్చి 28: దేశంలో సామ్రాజ్యవాదుల దోపిడికి వ్యతి రేకంగా భగత్‌సింగ్ ఉద్యమించాడని భగత్ సింగ్ కోరికలను నేటి పాలకులు విస్మరిస్తున్నారని, ఆయన ఆశ యాలను విద్యార్థులు ఆచారణలో ఉంచాలని మానవ హక్కుల వేదిక మాజీ రాష్ట్ర అధ్య క్షుడు గొర్రెపాటి మాధవరావు అన్నారు. కామ్రెడ్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వర్సిటీ లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో వర్సిటీ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిం చారు. ఈ సదస్సుకు వక్తగా హాజరైన గోర్రె పాటి మాధవరావు మాట్లాడుతూ.. భగత్ సింగ్ ఆశయ సాధనకు వర్సిటీ విద్యార్థులు కృషి చేయాలని దేశ సంపద ను కొంత మంది చేతుల్లోనే పెడుతున్నారని ఇండస్ట్రీ సర్వీస్ సెక్టర్ ను ప్రైవేట్‌పరం చేస్తున్నారని విమర్శించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ సరిత మాట్లాడుతూ.. భగత్ సింగ్ 23 ఏళ్ల వయ స్సులోనే దేశం గురించి ఆలోచించాడని, నేడు యువత మాత్రం చెడు మార్గంలో పయాణి స్తున్నారని చెడు కు దూరంగా యువత ఉండాలని అన్నారు. శాస్త్రీయ దృక్పథం ప్రతి ఒక్కరు అందిపుచ్చుకోవలన్నారు. ఈ కార్యక్ర మంలో పీడీస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, వర్సిటీ కార్యదర్శి జయంతి, నాయ కులు మోహిత్, ప్రిన్స్, దేవిక,రవీందర్, అక్ష య్, ఆకాశ్, బింధు, లహరి, నితిన్, వర్సిటీ విద్యార్థులు హాజరయ్యారు.

కర్నాటకలో నిజామాబాద్ జిల్లా దంపతుల ఆత్మహత్య

● జనవరి 4నుంచి లాడ్జిలో నివాసం ● అద్దె చెల్లించలేక.. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

ఖిల్లా (నిజామాబాద్), మార్చి 28 : నిజామాబాద్‌కు చెందిన దంపతులు కర్నాటక రాష్ట్రంలోని సోమవార్‌పేట్‌లో బుధవారం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే.. నిజామా బాద్ నగరంలోని గాయత్రినగర్‌కు చెందిన మేడవరపు రాజు(50), మేడవరపు స్వాతి(45)లు కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొన సాగిస్తుండేవారు. వీరికి సంతానం లేరు. గత జనవరి 4వ తేదీన వీరి ద్దరూ కర్నాటకలోని కొడుగు జిల్లా మడికేరి తాలుక సోమవార్‌పేట్ పట్టణంలో గల సువిద్ లాడ్జ్‌లో నివాసం ఉంటున్నారు. అద్దె మాత్రం సక్రమంగా చెల్లించేవారు. అయితే గత రెండు రోజుల క్రితం వారి వద్ద డబ్బులు అయిపోగా.. డబ్బుల కోసం వారు వారికి తెలిసిన వారికి కాల్ చేసి డబ్బులు కావాలని కోరారు. అయితే అద్దె చెల్లింపు నకు తమ వద్ద డబ్బులు లేవని లాడ్జి నిర్వాహకులకు తెలుపగా.. రెండు రోజుల్లో చెల్లించాలని రాజుకు గడువు ఇచ్చారు. దీంతో డబ్బులు ఇస్తామని చెప్పిన రాజు, స్వాతిలు బుధవారం రాత్రి లాడ్జ్ పై నీటిట్యాంక్‌కు నీడ కోసం ఏ ర్పాటు చేసిన షెడ్‌లోకి వెళ్లి నైలా న్ తాడుతో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నట్లు సోమవార్ పేట్ ఎస్సై రమేష్ తెలిపారు. వారి వద్ద గల ఆధార్ కార్డ్ ఆధా రంగా వారు నిజామాబాద్‌కు చెం దిన వారుగా గుర్తించామన్నారు. స్వాతి చెల్లెలు భారతి, కొడుకు శరత్‌లు అదే ప్రాంతంలోని సూర లది గ్రామంలో నివాసం ఉంటారని చెప్పారు. వారికి సమాచారం అందించగా.. వచ్చి మృతదేహాలను తీసుకొని వెళ్లినట్లు ఎస్సై వివరిం చారు.



మృతులు రాజు, స్వాతి

భార్యను చంపిన కేసులో భర్తకు జీవిత ఖైదు

బోధన్ రూరల్, మార్చి 28: భార్యను గొంతు కోసి హత్య చేసిన కేసులో భర్తకు జీవత ఖైదీ విధిస్తూ బోధన్ కోర్టు అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.రవికుమార్ గురువారం తీర్పును వెల్లడించారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి, రెంజల్ మండలం నీలా గ్రామానికి చెందిన చికెన్ వ్యాపారి పి.దేవోజీకి మెదక్ జిల్లా నల్లవాగు గ్రామానికి చెందిన మనుబాయితో వివాహం అయింది. కొన్నేళ్ళు బాగానే ఉన్నా మనస్పర్థలతో గొడవలయ్యాయి. మొదటి భార్య కాన్పు కోసం పుట్టింటికి వెళ్ళిన మణుబాయి అక్కడే భర్తపై కేసు నమోదు చేసింది. కేసు నడుస్తుండగా దేవోజీ విజయ అనే మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. కేసు నడుస్తుండగా మణుబాయి దేవోజీ మళ్ళీ కలిసిపోయారు. ఆమె తిరిగి భర్త దగ్గరకు వచ్చింది. అంత కలిసి జీవిస్తున్న సమయంలో మళ్ళీ గర్భం దాల్చిన ఆమె రెండవ కొడుకు జన్మనిచ్చింది. ఈ క్రమంలో మళ్ళీ భార్య భర్తల మధ్య గొడవలు మొదలు కావడంతో మరోసారి పుట్టింటికి వెళ్లిపోయిన మణుబాయి భర్తపై మళ్ళీ కేసు కేసు పెట్టింది. మధ్య వర్తుల ద్వారా మళ్ళీ రాజీ పడి భర్తకు దగ్గరకు వచ్చింది. ఈ విషయంలో భార్యపై కోపం పెంచుకున్న దేవోజీ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో చికెన్ కొట్టే కత్తితో 2021 మే 3న భార్య గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం పోలీసుల ఎదుట లొంగిపోయి నేరాన్ని అంగీకరించాడు. ఈ మేరకు అప్పటి సీఐ రవీంద్ర నాయక్, ఎస్ఐ మురళీ కేసు నమోదు చేసి సరైన సాక్షాధారాలను సేకరించి కోర్టుకు సమర్పించారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యామ్‌రావు వాదనలు వినిపించారు. ఈ మేరకు సాక్షాధారాలను పరిశీలించిన జడ్జి నిందితుడికి జీవిత ఖైదీ శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించారు. జరిమాన చెల్లించ లేని పక్షంలో రెండు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పును వెల్లడించారు. లైజనింగ్ అధికారి శంకర్ ఈ మేరకు వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది రాములు మనోహర్, సీఐ కోల నరేష్, సాయన్న తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా కొనసాగుతున్న పదోతరగతి పరీక్షలు

● ఇద్దరు ఇన్విజిలేటర్ల తొలగింపు

నిజామాబాద్ అర్బన్, మార్చి 28: జిల్లా వ్యాప్తంగా పదోతరగతి పరీక్షలు ప్రశాం తంగా కొనసాగుతున్నాయి. గురువారం జిల్లా వ్యాప్తంగా 141 పరీక్ష కేంద్రాల్లో నిర్వ హించిన బయోలాజికల్ సైన్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మొత్తం 22,024 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 21,976 మంది పరీక్షలకు హాజరుకాగా 48 మంది పరీక్షలకు గైర్హాజరయ్యారు. పరీక్షకు జిల్లా వ్యాప్తంగా ఎలాంటి మాస్‌కాపీయింగ్ కేసు నమోదు కాలేదు. అర్గుల్, జక్రాన్‌పల్లి సెంటర్లలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిం చిన ఇద్దరు ఇన్విజిలేటర్లు జె.సుందర్, జె.సంజీవ్‌కుమార్‌లను విధుల నుంచి తొలగించి నట్లు డీఈవో తెలిపారు.డీఈవో దుర్గాప్రసాద్ 6, జిల్లా పరిశీలకులు 5, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 27 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

నేడు నాగేపూర్ సొసైటీ మహజన సభ

నవీపేట,మార్చి28: మండలంలోని నాగేపూర్ సోసైటీ మహజన సభను శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని సోసైటీ కార్యదర్శి రమేష్ తెలిపారు. ఉదయం 11గం టలకు ఫకీరాబాద్‌లోని సోసైటీ కార్యాలయం ఆవరణలో చైర్మన్ శైలేష్ రావు దేశ్‌ము ఖ్ అధ్యక్షతన జరిగే మహజన సభకు సోసైటీ డైరెక్టర్లు, సంఘం సభ్యులు సకాలంలో హజరు కావాలని ఆయన కోరారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సంహిత ఎంపిక

డిచ్‌పల్లి, మార్చి 28: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల(ధర్మారం (బి)) విద్యా ర్థిని సంహిత జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక కావడంతో ప్రిన్సిపాల్ సంగీత గురు వారం అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చిన సంహిత జాతీ య స్థాయికి ఈ నెల 29నుంచి ఏప్రిల్ 1 వరకు మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటుందని ఫిజికల్ డైరెక్టర్ నీరాజరెడ్డి తెలిపారు.పీఈటీ జ్యోత్స్న, పాఠశాల సిబ్బంది క్రీడకారినిని అభినందించారు.

ఉపాధి హామీ పనులు అందరికి కల్పించాలి



పంచాయతీ కార్యదర్శికి సూచిస్తున్న ఎంపీడీవో సతీష్‌కుమార్

జక్రాన్‌పల్లి, మార్చి28: ఈ వేసవిలో పనులు అడిగిన కూలీలందరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని ఎంపీడీవో సతీష్‌కుమార్ సూచించారు. గురువారం మండలం లోని కేశ్‌పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ వేసవికాలం అడిగిన ప్రతీ కూలిలందరికి పనులు కల్పించాలన్నారు. అనంతరం కేశ్‌పల్లి, కేశ్‌పల్లితాండాలో తాగునీటి సరఫరా నిర్వహణను ఆయన పరిశీలించారు. వేసవి కాలం ముగిసే వరకు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఈసీలు రాంబాబు, నిహారిక, ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఫీల్డ్ అసిస్టెంట్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



సీజ్ చేసిన ట్రాక్టర్

రెంజల్,మార్చి28: మండలంలోని నీలా గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తు న్న ట్రాక్టర్‌ను పట్టుకుని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయన్న తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎటువంటి అనుమతులు లే కుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు పోలీసు సిబ్బం దితో కలిసి నీలా గ్రామ శివారులో ఒక ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సాయన్న హెచ్చరించారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

మాక్లూర్ , మార్చి28: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని బోంకన్‌పల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు పశుసంవర్థక శాఖ అధి కారులు డాక్టర్ కిరణ్‌దేశ్‌పండే తెలిపారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న వ్యాధి నిరోధక టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో పశువైద్యాధికారిణి ఉమమసాహెర్, పశువైద్య సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

35 కుర్చీలను వితరణ చేసిన పూర్వ విద్యార్థులు

సిరికొండ మార్చి 28: గడ్కోల్ హైస్కూల్లో చదివిన పూర్వ విద్యార్థులు 35 కుర్చీల ను ఉచితంగా అందజేసి తాము సైతం పాఠశాల కోసం అంటు ఉదార స్వభావాన్ని చూపించారు. సిరికొండ మండలం గడ్కోల్ హైస్కూల్లో 2009 -2010లో పదో తరగ తి చదివిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సహా యాన్ని అందజేద్దామని ముందుకు వచ్చారు.అనుకున్నదే తడవుగా తల ఇంత డబ్బు లు జమా చేసి 35 కుర్చీలను కొనుగోలు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అంద జేశారు.సుమారు పదహారు వేలు వెచ్చించి కుర్చీలను కొనుగోలు చేసి పాఠశాలకు అం దజేశారు.ఒడ్డెం ప్రశాంత్,నరహరి తదితరులు పాల్గోన్నారు.


చికిత్స పొందుతూ మహిళ మృతి

నవీపేట,మార్చి28: మండల కేంద్రానికి చెందిన శివరాశి చంద్రకళ(65)అనే మహి ళ చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందిందని ఎస్ఐ యాదగిరి గౌ డ్ తెలిపారు. గత వారం మండలంలోని నందిగామలో బంధువుల అంత్యక్రియల కో సం భార్యాభర్తలు బక్కన్న, చంద్రకళలు వెళ్లారని, తిరిగి నందిగామ నుండి యంచ వరకు ఆటో వచ్చారు. ఆటో దిగుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడం తో చంద్రకళకు తీవ్ర గాయాలయ్యాయని వెంటనే ఆమెను జిల్లా కేంద్రంలోని ప్రైవే టు ఆసుపత్రికి తరలించారని అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందిందని ఎస్ఐ తెలిపారు. మృతురాలికి భర్త బక్కన్న, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికెన్ గున్యాకు ప్రధాన కారణం మంచి నీరేనా!?

డిచ్‌పల్లి, మార్చి 28: మండలంలోని నడిపల్లి గ్రామంలో చికెన్ గున్యా వ్యాధి గ్రస్థులు అధికమవుతుండటంతో గ్రామస్థులు ఆందోళనకు గురి అవుతున్నారు. గ్రామంలో పారిశుధ్యలోపం తాగునీటి సరఫరాలో క్లోరినేషన్ లేక నీటి కారణంగా కీళ్ల నొప్పులు, ఎముకల నొప్పులు అధికమవుతున్నట్లు బాధితులు వాపోతున్నారు. గ్రామానికి చెందిన శేఖర్, రంజిత్, సాయిలు, రాజేందర్, సుమలత, సుజాత, రవి, సుమ, సంతోశ్, వెంకటస్వామి, సుదర్శన్, కవిత లు చికెన్ గున్యా భారిన పడి అస్వస్థతకు గురి అయ్యారని ఈ వ్యాధి సోకిన వారికి ముక్కు, ముఖభాగం నల్లబడటంతో పాటు కీళ్ల నొప్పులతో నడవలేని పరిస్థితినెలకొందని గ్రామస్థులు వాపోతున్నారు. జిల్లా వైద్యశాఖ అధికారులు వ్యాధి గ్రస్థులను గుర్తించి వెంటనే ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసేల చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డిని కలిసిన నేతలు



బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసిని మండల బీఆర్ఎస్ నాయకులు

ఎడపల్లి,మార్చి 28: ఎడపల్లి మండల ఎం పీపీ, ఎంపిటిసీలు, బీ ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురు వా రం బీఆర్ఎస్ నిజా మాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మె ల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఆయన నివాసంలో మ ర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజారిటీతో నిజామాబాద్ ఎంపీగా బాజిరెడ్డి గోవర్ధన్ గెలుస్తారని, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ఆయన గెలుపునకు కృషి చేస్తామని వారు అన్నారు. ఆయనను కలిసిన వారిలో ఎంపీపీ కొండెంగల శ్రీని వాస్, ఎంపిటిసి సంజీవ్, మాజీ ఎంపీపీ గైనీ పోచయ్య, మాజీ సర్పంచ్‌లు భట్టు హన్మాండ్లు, దశరథ్, నాయకులు ఇస్తారి, సురేష్, నాగేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

నగరంలో కేటేశ్వరస్వామి విగ్రహావిష్కరణ


విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, జడ్పీచైర్మన్

పెద్దబజార్,మార్చి 28: నగరంలో గురువారం జరిగిన పరమపూజ్య మేదరికుల కేటేశ్వరస్వామి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావులు పాల్గొన్నారు. సంఘం ఆధ్వర్యంలో ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆ సంఘం వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎంపీ, ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకం తీసుకువచ్చి ఆదుకుంటుందని తెలిపారు.

బడారాంమందిర్ పాఠశాల పరిశీలన

నిజామాబాద్ అర్బన్, మార్చి 28: నగరంలోని బ్రహ్మపురి గాజుల్‌పేట్ అనుబంధ శ్రీ బడారాంమందిర్‌లోని అప్పర్ ప్రైమరీ పాఠశాలను దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ సుప్రియ గురువారం పరిశీలించారు. పాఠశాల శిథిలావస్థకు చేరడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. వర్షాకాలం సమయంలో ఇబ్బందులు ఉండటం వల్ల మరమ్మతులు చేయించడా లేకుంటే ఇతర ప్రాంతానికి మార్చడమా అనే విషయాలను దేవాదాయ శాఖ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని ఆమె తెలిపారు. ఆమె వెంట పాఠశాల హెడ్‌మాస్టర్ కృపాల్‌సింగ్, శ్రీబడారాంమట్ ఫిట్‌పర్సన్ జి.వేణు, కార్యనిర్వహణ అధికారి వి.శ్రీధర్, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్య ప్రకాశిక 'కవిత్వం'

- విద్యాశాఖ జేడీ సరోజినిదేవి


పుస్తకావిష్కరణలో పాల్గొన్న కవులు

సుభాష్‌నగర్, మార్చి 28: చైతన్యంతో ప్రకాశించే మాటల మలయమారుతం కవిత్వం అని విద్యాశాఖ జేడీ సరోజినిదేవి అన్నారు. కేర్ డిగ్రీ కళాశాలలో హరిద రచయితల సంఘం నిర్వహించిన కవిత్వ కార్యక్రమంలో గురువారం ఆమె పాల్గొన్నారు. కవిత్వమైన, పాటైనా ప్రజలను అలరించడమే కాకుండా వారి జీవన విధానంలో మార్పు తీసుకురావాలని ఆమె అన్నారు. అధ్యయనం, అభ్యసం చే సి కవిత్వం రాయాలన్నారు. పాలడుగు నాగయ్య రాసిన దస్తి, బొమ్మలాట, మనిషి మారాలి వంటి కవితలను పాడి వినిపించారు. ఘనపురం దేవేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పంచారెడ్డి లక్ష్మణ్, నరాల సుధాకర్, కాసర్ల నరేష్‌రావు, తిరుమల శ్రీనివాస్ ఆర్య, పద్మజారెడ్డి, సుజాత, లక్ష్మి, వసంత లక్ష్మన్, మద్దుకడి సాయిబాబు, గుత్ప ప్రసాద్, సిర్పలింగం, శంకర్, పద్మావతిలు తమ కవిత్వాన్ని ఈ సమావేశంలో వినిపించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నవీన్, నాగనాథు, సాయి, కిరణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో 5కే రన్ ప్రారంభించిన ఆర్డీవో



డిచ్‌పల్లిలో 5కే రన్ ప్రారంభిస్తున్న ఆర్డీవో రాజేందర్‌కుమార్

డిచ్‌పల్లి, మార్చి 28: మండల పరిధిలో 44వ జాతీయ రహదారిపై ఓటు హక్కు ప్రాధాన్యత తెలుపుతూ ఆర్డీవో రాజేందర్ కుమార్ 5కే రన్ ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ఓటు వేయడం, మరువొద్దని, ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ఓటు వేయడానికి సమయం కేటాయించడం ప్రతీ ఓటరుబాధ్యత అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ప్రభాకర్,ఆర్ఐ సంతోశ్, డిప్యూటీ తహసీల్దార్,రెవెన్యూ సిబ్బంది తిరుమల కళాశాల విద్యార్థులు, డిచ్‌పల్లి పోలీసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని కలిసిన నాయకులు


జీవన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

జక్రాన్ పల్లి,మార్చి28: నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని జక్రాన్‌పల్లి మండల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. గురువారం జగిత్యాలలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని కలిసి బొకె ఇచ్చి సత్కరించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో యువకులే ముఖ్య పాత్ర పోషించాలని, నా విజయానికి బాసటగా నిలవాలని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షుడు వినోద్, మాల మహానాడు యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కిరణ్ అనుపాల్, నాయకులు సాగర్, తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో మహాజన సభలు

మోపాల్, మార్చి 28: ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామాల్లో తొందరగా ప్రారంభించాలని రైతులు కోరారు. గురువారం బోర్గాం(పి) సొసైటీ అధ్యక్షులు, డీసీసీబీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహజన సభ నిర్వహించారు. ఈ సభలో ఠాణాకుర్తు, బోర్గాం(పి) గ్రామాల రైతులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, సొసైటీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం కోతలకు వచ్చాయని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్‌ను ఇప్పించే విధంగా చూడాలని రైతులతో పాటు ప్రజాప్రతినిధులు కోరారు. ఈసందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మధ్యదళారులకు అమ్ముకొని మోసపోవద్దని కోరారు. త్వరలోనే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చూస్తామని తెలిపారు. సమావేశంలో మాజీ సర్పంచులు చిట్టి సాయిరెడ్డి, ఈగ శ్రీనివాస్ రెడ్డి, ఎర్రన్న, వీడీసీ అధ్యక్షులు నర్సారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ జయకృష్ణ, సొసైటీ డైరెక్టర్లు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

- గోదాముల నిర్మాణానికి ఏకగ్రీవ తీర్మానం

కోటగిరి: రైతుల ప్రయోజనాల కోసం గోదాములను నిర్మించాలని విండో మహజన సభలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. కోటగిరి మండలంలోని కొత్తపల్లి విండో మహజన సభ గురువారం విండో అధ్యక్షులు సునీల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విండో అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. కొత్తపల్లి సహకార సంఘం పరిధిలోని ఎక్లాస్‌పూర్ క్యాంప్, లింగాపూర్ గ్రామాలలో 250 మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సహకార సంఘం పరిధిలోని ఎక్లాస్‌పూర్, అడ్కాస్‌పల్లి, బస్వాపూర్ గ్రామాల్లో పండించిన ధాన్యం మార్కెట్ కమిటీ పరిధిలో ఉండగా ప్రస్తుతం వాటిని కొత్తపల్లి విండోకే చెందేలా ప్రకటన రావడంపై సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విండో కార్యదర్శి కమలాకర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బోర్గాం(పి) సొసైటీలో మహజన సభ నిర్వహిస్తున్న దృశ్యం

సిరికొండ: సహకార సంఘంలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సహకార సంఘాన్ని అభివృద్ధి చేద్దామని సిరికొండ పీఏసీఎస్ అధ్యక్షులు చల్లెం గంగాధర్ పిలుపు నిచ్చారు. సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు గంగాధర్ అధ్యక్షతన గురువారం జరిగిన మహజన సభలో చైర్మన్ మాట్లాడారు, అంతకు ముందు కార్యదర్శి మమ్మాద్ అలీ ఏడాది కాలానికి చెందిన నివేదికను చదివి వినిపంచారు. నివేదికపై రైతులు అడిగిన ప్రశ్నలను నివృత్తి చేశారు.అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘ సభ్యులు, డైరెక్టర్లు, పాలక వర్గ సభ్యులు సహకరిస్తే సంఘాన్ని నిస్వార్థంగా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఇప్పటి వరకు సంఘానికి బాకీ ఉన్న సిబ్బంది కావచ్చు, డైరెక్టర్లు కావచ్చు సంఘానికి బాకీ ఉంటే వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. వానకాలం, యాసంగి పంటలకు అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు రైతులకు బహిరంగా మార్కెట్ల ఉండే ధరలకంటే తక్కువ ధరకు అందజేయడం జరుగుతోంది

- రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

రెంజల్: రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల పాలు చేయకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి రైతులు అధిక లాభాలు పొందాలని విండో చైర్మన్‌లు మోహినోద్దీన్, ఇమామ్ బేగ్, భూమారెడ్డిలు అన్నారు. గురువారం రెంజల్, నీలా, దూపల్లి సొసైటీలలో చైర్మన్‌ల అధ్యక్షతన మహజన సభను నిర్వహించారు. సొసైటీలకు సంబంధించిన చిట్టాపద్దులను కార్యదర్శులు సభ్యులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా చైర్మన్‌లు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల పాలు చేయకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని అన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాము పండించిన ధాన్యాన్ని విక్రయించి అధిక లాభాలు పొందాలని అన్నారు. రైతులకు సకాలంలో ఎరువులను అందించి సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శులు రాము, పాలకవర్గం సభ్యులు తదితరులున్నారు.

రేపటి నుంచి ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు

- ముస్తాబైన ఆలయం
- పాల్గొననున్న సినీనిర్మాత దిల్‌రాజ్

మోపాల్, మార్చి 28: మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలోగల ఇందూరు తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు మార్చి 30వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధి నర్సింహారెడ్డి తెలిపారు. ఈ ఉత్సవాలలో దేవనాథ రామానుజ జీయర్ స్వామి, అహోబిలం రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో వారం రోజుల పాటు ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ధ్వజారోహనం, అగ్నిప్రతిష్ఠ, శేష వాహన సేవ, సోమవారం ఉత్సవ మూర్తులకు సూర్యప్రభ చంద్రప్రభ, గజవాహన సేవలతో ఎదుర్కోలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మంగళవారం కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త నర్సింహారెడ్డి తెలిపారు. సినీ నిర్మాత దిల్‌రాజ్ కుటుంబ సభ్యులందరూ పాల్గొననున్నారు. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని గతవారం రోజుల నుంచి ముస్తాబు చేశారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లను చేశారు. ప్రతి సంవత్సరం ఉత్సవాలను కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్నారు.


ముస్తాబైన ఇందూరు తిరుమల ఆలయం

కాంగ్రెస్ పార్టీలో చేరిన పల్లికొండ ఎంపీటీసీ

భీమ్‌గల్‌రూరల్ మార్చి28: భీమ్‌గల్ మండలంలోని పల్లికొండ గ్రామానికి చెందిన ఎంపీటీసీ ఏశాల కృష్ణ గురువారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో సుమారు 200మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్‌కుమార్ ఎంపీటీసీ కృష్ణను సాధారంగా పార్టీ కండువ వేసి ఆహ్వానించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ప్రతీ కార్యకర్త పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోదిరె స్వామి, నర్సయ్య, కుంట రమేష్, కోరాడి రాజు, పల్లె శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

'కంటోన్‌మెంట్ ఎమ్మెల్యే టిక్కెట్ పిడమర్తి రవికి ఇవ్వాలి'


నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్, మార్చి 28: కంటోన్‌మెంట్ ఎమ్మెల్యే టిక్కెట్ డాక్టర్ పిడమర్తి రవికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ జిల్లాకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఢిల్లీ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాదిగ జేఏసీ జిల్లా నాయకులు బరికుంట శ్రీనివాస్, తెడ్డు గంగారాంలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12 శాతం ఉన్న జనాభా గల మాదిగలకు కంటోన్‌మెంట్ ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించి మాదిగలకు రాజకీయంగా న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థి ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపి రాష్ట్ర సాధనలో పిడమర్తి రవి కీలకపాత్ర పోషించారన్నారు. దళిత బహుజన గొంతుకైన మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవిని ఎమ్మెల్యేగా గెలిపించుకునే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఇప్పటికే జనాభాలో మాదిగలకంటే తక్కువగా ఉన్న మాలలకు రెండు ఎంపీ సీట్లు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కంటోన్‌మెంట్ ఎమ్మెల్యే సీటు పిడమర్తి రవికి కేటాయించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాదిగ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తా : ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి


భక్తులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్, మార్చి28: గ్రామాలలో ఆలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను ఎల్లవేళల అందజేస్తానని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. గురువారం ఆర్మూర్ మండలం అమ్దాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించనున్న హోమం, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు భక్తీభావన అలవర్చుకోవాలని, సూచించారు. ధర్మాన్ని రక్షించడం లో ప్రజలు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, ఉమ్మెడ రాజేశ్వర్, రవి చంద్ర, రాజేందర్, పెద్ద రాజేశ్వర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

- ప్రజలు భక్తిశ్రద్ధలతో ముందుకు సాగాలి

మాక్లూర్: ప్రజలు దైనందిక జీవితంలో భక్తిశ్రద్ధలతో ముందుకు సాగాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని మానిక్‌భండార్ శివారులో గల శ్రీనివాస్‌నగర్‌కాలనీలో శ్రీ అభయంజనేయస్వామి సీతరామచంద్ర లక్ష్మణ హన్మన్ సమేత ఉత్సవ విగ్రహాల వాయు ప్రతిష్ఠ పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేదపండితులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వనంలో మొక్కల సంరక్షణ చేపట్టిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

మోర్తాడ్, మార్చి28: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం గురువారం పట్టణ ప్రకృతి వనం నర్సరీలో విద్యార్థులు మొక్కల సంరక్షణ చేపట్టారు.ఎన్ఎస్ఎస్ శిబిరంలో మొక్కలకు కలుపు తీయడం, నీళ్ల పోయ డం చేశారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అంటు నినా దం చేశారు. వాలంటీర్లు వాలంటీర్లు ఇంటిం టికి తిరుగుతూ మొక్కలను పంపిణీ చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున చలి వేంద్రం ద్వారా ప్రయాణికులకు మంచినీటి సదుపాయం కల్పించారు. ఓజోన్ పొర పలచబడకుండా తీసుకోవాల్సిన జా గ్రత్తలు, సౌర తుఫాన్‌లు, అమ్లా వర్షాలు నిరోదించే మా ర్గాల ను ప్రజలకు వివరించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందు న వృద్ధులు, చిన్న పిల్లలు, ముఖ్యంగా అనారోగ్య సమస్యలు ఉన్న వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులు వివ రించా రు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మర్రిపల్లి భూపతి, సోని, శ్రీజ, గిరిజ, నరేష్, శిల్ప, సాయి, సుష్మ, బార్గవి, వర్షిణి, అనిల్, సాయి తేజ, శ్రావణ్, తదితరులు ఉన్నారు.


మోర్తాడ్ ప్రకృతి వనంలో కలుపు తీస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

- విద్యార్థులు సేవభావంలో ముందుండాలి

జక్రాన్‌పల్లి: విద్యార్థులు సేవ కార్యక్రమాల్లో ముందుండి కొనసాగాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి కె.చైతన్యశాంతి అన్నారు. గురువారం మండలంలోని బ్రహ్మణ్‌పల్లి గ్రామంలో ఆర్మూర్ సాంఘీక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవ పథకం, ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. వారం రోజుల పాటు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో అభివృద్ధి పనులు చేశారన్నారు. ఇలాగే భవిష్యత్‌లో విద్యార్థులు సేవ కార్యక్రమాల్లో ముందుకు సాగాలన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం సభ్యులు భవిత, బాలమణి, సెక్రెటరీ హరిష్, ఎంపీటీసీ రాజు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలి



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్

ఎడపల్లి, మార్చి 28: పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ రోజు కావలసిన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని బోధన్ ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్ అన్నారు. గురువారం ఎడపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి కేంద్రాలలో పోలింగ్ రోజు కావలసిన మౌలిక వసతులపై తహసీల్దార్‌ను, బూత్ లెవల్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలు ఉన్నందున బోధన్ నియోజకవర్గంలోని 5 మండలాలలో కలిపి 246 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో ఎడపల్లిలోని 9 పోలింగ్ కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు.పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ రోజు కావలసిన అన్ని మౌళిక వసతులను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించడం వలన (ఎంసీసీ) మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు సహకరించి ఎంసీసీ నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధన్వాల్, బిఎల్ఓలు కంజర్ సుచరిత, తులసి, గంగామణి, శారద,సావిత్రి తదితరులు ఉన్నారు.

దుబ్బాకలో ఉచిత పశువైద్య శిబిరం

ధర్పల్లి, మార్చి 28: మండలంలోని దుబ్బాక గ్రామంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆవులు, గేదెలు, దూడలు, మేకలకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామంలోని పశువులన్నింటికి టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు బాలిక్ హైమద్, పశుసంవర్ధకశాఖ అధికారి జగన్నాథచారి, గంగాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.155	రూ.225	రూ. 265
వెన్‌కాబ్(కిలో)	రూ.160	రూ.235	రూ. 275

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	అర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.67,900	రూ.62,600	రూ.785

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్..

స్ర్కీన్-1 : టిల్లు స్క్వేర్ (10.10, 1.10, 4.10, 7.50, 10.50)
స్ర్కీన్-2 : గాడ్జిల్లా అండ్ కాంగ్ (3డీ) (తెలుగు) (12.00, 2.40)
: గాడ్జిల్లా అండ్ కాంగ్ (3డీ) (ఇంగ్లీష్) (5.20, 8.00, 10.40)
స్ర్కీన్-3 : ది గోట్ లైఫ్ (12.05, 7.00)
: రజాకర్ (3.45)
: ఓం భీమ్ భుష్ (10.40)
స్ర్కీన్-4 : స్ర్కూ (హిందీ) (10.45, 1.35, 7.40, 10.30)
: ప్రేమలు (4.25)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్ర్కీన్-1 : టిల్లు స్క్వేర్ (10.45, 1.40, 4.35, 7.30, 10.25)
స్ర్కీన్-2 : గాడ్జిల్లా అండ్ కాంగ్ (తెలుగు) (10.45, 1.50, 4.25, 10.25)
: ఓం భీమ్ భుష్ (7.30)
స్ర్కీన్-3 : ది గోట్ లైఫ్ (1.15, 7.25, 10.40)
: కలియుగ పట్టణంలో (4.30)

దేవి : టిల్లు స్క్వేర్ (11.15, 2.15, 6.15, 9.15)
లలితమహల్ : ఓం భీమ్ భుష్ (11.15, 2.15, 6.15 9.15)
నటరాజ్ : గాడ్జిల్లా అండ్ కాంగ్ (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : రజాకర్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్